www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 21 మే 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా

ప్రజాశక్తి-నెల్లూరు :క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యాచరణలో భాగంగా నగర పాలక సంస్థ ప్రణాళికాబద్ధంగా నిర్వ హిస్తున్న డోర్ టు డోర్ చెత్త సేకరణకు ప్రజలంతా సహకరించాలని, హోటళ్ళు, వ్యాపార వాణిజ్య కార్యాలయాల నిర్వాహకులు బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే భారీ జరిమానాలు విధిస్తామని కమిషనర్ కమిషనర్ వికాస్ మర్మత్ హెచ్చరించారు. శనివారం స్థానిక 26 వ డివిజను జ్యోతి నగర్, చంద్ర మౌళి నగర్, 29 వ డివిజను అయ్యప్ప గుడి ప్రాంతాల్లోని శానిటేషన్ మస్టర్ పాయింట్లను ఆయన తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, సూపర్వైజర్లు, సచివాలయం శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉపాధి హామీకి అనారోగ్యం..!

- మెడికల్ కిట్స్‌కి మంగళం
- 3.20 లక్షల జాబ్‌కార్డుల మంజూరు
- రూ. 53 కోట్లు మెటీరియల్ బకాయిలు

ఉపాధి హామీ పథకానికి అనారోగ్యం కలిగినట్లు కనిపిస్తోంది. పేదల కూలీల బతుకు జీవనం కోసం తీసుకొచ్చిన ఈ పథకంలో తొలినాళ్లలో ఎంతో ప్రాముఖ్యత కల్పించారు. ఆరోగ్యం నుంచి, కూలీలు, పనిదినాలు, సకాలంలో కూలీలు ఇవ్వడం వంటివాటికి ప్రాధాన్యత ఇచ్చారు. రాను రాను ఈ పథకం కేంద్రం ఉచిత పథకంలా మార్చుతోంది. కూలీలు పనిచేసే చోట ప్రాథమిక చికిత్స కిట్స్‌కు పూర్తిగా మంగళం పలికినట్లు తెలుస్తోంది. ఎప్పుడో పదేళ్ల క్రితం అందించిన కిట్స్ మాత్రమే ఉండగా,అందులో కొత్తవి ఏమీ రాలేదని కూలీలు చెబుతున్నారు. కేంద్రం ఎన్ఐసి కింద దేశ వ్యాపితంగా ఒకే విధానం తీసుకొచ్చింది. స్థానికంగా అక్కడక్కడా ఉన్నతాధికారుల ఆదేశాలతో, కింద స్థాయి అధికారులు వీటిని ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం " ప్రజాశక్తి" కథనానికి స్థానిక అధికారులు కూలీలకు టెంట్లు, మజ్జిగ, వాటర్ సదుపాయం కల్పించారు. ఇది కేవలం కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితమయ్యాయి..

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ఇప్పుడు తూతూ మంత్రంగా ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు కనిపిస్తోంది. పేద కూలీలకు ఏడాదిలో వందరోజుల పనిదినాలు కల్పించే దిశగా యుపిఎ ప్రభుత్వంలో తీసుకొచ్చిన ఉపాధి హామీ చట్టం చిన్నగా తూట్లు పొడిచేలా కనిపిస్తోంది. గత ప్రభుత్వాలు తీసుకొచ్చిన అనేక పథకాలను కేంద్రం నీరు గార్చింది. కార్మిక చట్టాలనే మార్చేసి, కార్మిక వర్గాన్ని ఇబ్బందులకు గురిచేస్తుంది. పేద ప్రజల కోసం పనిచేస్తున్నానని చెప్పే కేంద్రం పేదలను ఇబ్బందులకు గురిచేస్తుంది. ప్రస్తుతం జిల్లా వ్యాపితంగా 3.20 లక్షల జాబ్ కార్డులను అధికారులు మంజూరు చేశారు. జిల్లాలోని మెట్ట ప్రాంతాల్లో సాగునీటి సమస్యలు ఏర్పడడంతో ఇతర పనులకు కూలీలు వెళుతున్నారు. వ్యవసాయ కార్మికులు ప్రధానంగా ఉపాధి హామీ పనులకు వెళుతున్నారు. జిల్లాలోని 38 మండలాల్లో ప్రతి రోజూ ఉపాధి పనులు సాగుతున్నాయి. వేసవి కావడంతో కొన్ని ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని చెబుతున్నా అందుకు సంబంధించిన నిధులు మాత్రం కనిపించడం లేదు. 2009 సమయంలో ఉపాధి హామీ పథకం వచ్చినప్పుడు డ్వామా అధికారులు గ్రామాల్లోనూ ప్రత్యేకంగా ఆరోగ్య పరిరక్షణ కోసం కిట్స్ అందజేసింది. ప్రస్తుతం జిల్లాలో 30 శాతం అందుబాటులో లేవని తెలుస్తోంది. ఆరోగ్య రక్షణ కోసం ప్రత్యేక సదుపాయాలు ఏమీ కనిపించడం లేదు. జిల్లాలోని 38 మండలాల్లో అక్కడక్కడా కొన్ని గ్రామాల్లో మాత్రమే ఇవి దర్శనమిస్తున్నాయి. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా అందుకు సంబంధించిన నిధులు అందుబాటులో లేవని అధికారులు చెబుతున్నారు. కూలీల వేతనంతోపాటు, మెటీరియల్ కూడా సకాలంలో అందడంలేదు. అధికారులు ప్రతి వారం కూలీలు చెల్లిస్తున్నామని చెబుతున్నా కింద స్థాయిలో అందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి. వరికుంటపాడు మండలంలో తాజాగా కూలీలతోపాటు, గతంలో రెండు వారాల నగదు చెల్లించలేదని కూలీలు చెబుతున్నారు. సంగం, బుచ్చి, ఆత్మకూరు, దుత్తలూరు, వింజమూరు ఒక్కటేమి అన్ని ప్రాంతాల్లో ఇలాంటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఉష్ణోగ్రతలు భారీగా పెరిగిన ప్రస్తుత పరిస్థితుల్లో బతుకు జీవుడా అంటూ ప్రతి ఒక్కరూ కూలీ పనులకు వెళుతున్నారు. మారిన జీవన విధానంలో ఎక్కువ మంది కూలీలు ఉపాధి పనులకు వెళుతున్నారు. జిల్లా వ్యాపితంగా మెటీరియల్ నగదు సుమారు రూ.53 రావాల్సి ఉందని తెలుస్తోంది. కూలీల తోపాటు, మెటీరియల్ నగదు ఇవ్వడంలోనూ నిర్లక్ష్యం కనిపిస్తోంది.

సంగం మండలంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

మెడికల్ కిట్స్ అందుబాటులో లేవు..

సుబ్బమ్మ, ఇందుకూరుపేట

ఉపాధి హామీ పథకం వచ్చిన తొలినాళ్లలో ప్రతి పనిదగ్గర మెడికల్ కిట్స్ ఉండేవి. ప్రస్తుతం కనిపించడం లేదు. అధికారులను అడిగితే ఇప్పుడు రావడం లేదని చెబుతున్నారు. మాకు ఏం బాగలేకపోయినా మేమే మందులు తెచ్చుకోవాల్సి వస్తుంది. గతంలో టెంట్లు, మజ్జిగ, మంచినీరు ఇచ్చేవారు. మేమే ఇళ్ల వద్ద నుంచి నీళ్లు తెచ్చుకుంటున్నాం. ఉదయం 7 నుంచి 11 గంట వరకు పనులు చేస్తున్నాం, చెట్ల నీడలోనే సేద తీరుతున్నాం. గతంలో ఉన్న సదుపాయాలు ప్రస్తుతం కనిపించడం లేదు. తూతూ మంత్రంగా సాగుతోంది. కూలీలు రావడానికి కాస్త ఆలస్యం అవుతోంది.

"పోలుబోయిన" రహస్యం ఏమిటీ..?

- బాబాయ్, అబ్బాయ్ మళ్లీ రచ్చ
- అవినీతి, అక్రమాలు, అసంఘిక కార్యక్రమాలు
- ఇంటర్నేషనల్ నోటీసులున్నాయి-అనిల్
- నీఅవినీతి భాగోతం తెలుసు - రూప్

నెల్లూరు నగరం వైసిపి రాజకీయం మళ్లీ వేడెక్కింది. గత కొంత కాలంలో ఎంఎల్ఎ పి.అనిల్‌కుమార్‌యాదవ్, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ మధ్య పచ్చగడ్డేస్తే భగ్గు మంటున్న విషయం తెలిసిందే. అవినీతి, అక్రమాలు, అసాంఘిక కార్యక్రమాల్లో తలెత్తిన వివాదమే వీరి మధ్య గొడవలకు కారణంగా ప్రచారం జరుగుతోంది.ఈనెల 12న ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్‌రెడ్డి కావలిలో ఇద్దరు నేతలు చేతులు కలిపి కలిసి పనిచేయాలని ఆదేశించారు. వారం రోజులు కాకముందే మళ్లీ రోడ్డున పడ్డారు. వైసిపి కార్యకర్తపై జరిగిన దాడిలో అనిల్ ప్రమేయం ఉందని, రూప్ కుమార్‌యాదవ్ ఆరోపించారు. తన జోలికి వస్తే బాగుండదంటూ అనిల్‌కుమార్‌యాదవ్ తీవ్రంగా స్పందించారు. ఒకరి అవినీతి, మరొకరు బయటపెట్టడానికి సిద్ధమయ్యారు. అసలు " పోలుబోయిన" కుటుంబంలో జరిగిన రహస్యం ఏమిటనేది ఇప్పుడు ప్రశ్నగా మారింది..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు వైసిపిలో విభేదాలు తగ్గేలా కనిపించడం లేదు. ఎంత అన్యోన్యంగా ఉన్న బాబాయ్ రూప్‌కుమార్ యాదవ్, అబ్బాయి అనిల్ కుమార్‌యాదవ్ ఇప్పుడు నిప్పులు చిమ్ముతున్నారు. దాడులు చేసుకునే స్థాయికి వచ్చినట్లు తెలుస్తోంది. వీరి మధ్య విభేదాలకు కారణాలు ఏమిటనే విషయం అందరిలో ఆశ్చర్యం కలిగిస్తుంది. నెల్లూరు నగరంలో ఏం చేసినా ఇద్దరు నేతలు కలిసే చేశారు. ఒకరి రహస్యం, మరొ కరికి తెలుసు. గత కొంత కాలంలో ఇద్దరు దూరంగా ఉంటున్నారు. ఇటీవల రూప్‌కు మార్‌యాదవ్‌కు సన్నిహితుడు కార్పొరేటర్‌పై దాడి జరిగింది. అప్పట్లో అనిల్‌కుమార్‌యాదవ్ ప్రమేయం ఉందని ఆరోపణలు చేశారు. తాజాగా రూప్‌కుమార్ అనుచరుడుపై శుక్రవారం హత్యాయత్న ప్రయత్నం చేశారు. దీని వెనుక అనిల్‌కుమార్ యాదవ్ ప్రమేయం ఉందని రూమ్‌కుమార్ ఆరోపించారు. ఇంతటితో ఆగకుండా ఆయన అవినీతి చిట్టా తనవద్ద ఉందని, బయటపెడితే బాగుండదని, మరోసారి మా కార్యకర్తల జోలికి వస్తే ప్రతిదాడులు తప్పవని హెచ్చరించారు. అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నాడని, అంతా తనకు తెలుసునని, వైసిపి అధిష్ఠానం వద్దే తేల్చుకుంటానని, ప్రకటించారు. ఎంఎల్ఎ అనిల్‌కుమార్‌యాదవ్ కూడా అదే స్థాయిలో స్పందించారు. రూప్‌కుమార్ వల్ల అనేక ఇబ్బందులు పడ్డానని, అవమానాలు ఎదుర్కొంటున్నానని, బెట్టింగ్ అనిల్ అంటూ అందరూ ఎద్దేవా చేస్తున్నారని, ఇది ఎవరి వల్లో తనకు తెలుసునంటూ రూప్‌కుమార్ గురించి మట్లాడారు. అంతే కాకుండా ఇంటర్‌నేషనల్ నోటీసులు వచ్చాయని వాటిని బయటపెడితే పరిస్థితి మరోలా ఉంటుందని హెచ్చరించారు. దీంతో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది. ఇద్దరు నేతలు ఒకరి అవినీతి, అక్రమాలు, అసాంఘీక కార్యక్రమాలను బయటపెట్టుకుంటున్నారు. ఇది పార్టీకి తీవ్ర నష్టమంటూ ఆపార్టీ నేతలు చెబుతున్నారు. అసలు ఇద్దరి మధ్య ఏం జరిగింది. ఆ అవినీతి, అక్రమాలు బయటపెట్టాలని ప్రతిపక్షపార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇద్దరిని కలపాలని చూస్తుంటే, ఇక్కడ నేతలు మాత్రం కలిసేలా కనిపించడం లేదు. ఈ వివాదం ఎటు దారితీస్తుందో చూడాలి..

మాట్లాడుతున్న ఎంఎల్ఎ అనిల్‌కుమార్

రూప్‌కుమార్ యాదవ్

భోజన ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి -కందుకూరు : 24వ వార్డు టిడిపి అధ్యక్షులు మదిర మధు సహకారంతో జూనియర్ ఎన్‌టిఆర్ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలో గడిచిన నాలుగేళ్లుగా సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ సంవత్సరం కూడా పట్టణంలోనీ పేదలకు 120 భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఎన్‌టిఆర్ అభిమానులు మదిర బ్రహ్మరూప్, నూరు, మనోహర్, లోకేష్, నాగా, హనీఫ్, శశి కిరణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ తరగతులు

ప్రజాశక్తి -ఉలవపాడు :వేసవి శిక్షణ తరగతులలో భాగంగా ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో శనివారం మొత్తం 45 మంది విద్యార్థులు పాల్గొన్నారు. తొలుత వీరితో నీతి కథలు, జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు చదివించి అనంతరం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. వేసవి శిక్షణా తరగతుల్లో పాల్గొన్న విద్యార్థుల అందరికీ ఉలవపాడు గ్రామ నివాసి బిఎస్ఎన్ ప్యాకేజ్ డ్రింకింగ్ వాటర్ యజమాని బి సుబ్రమణ్య కుమార్ స్నాక్స్ ఇచ్చి పిల్లలను ఆనందపరిచారు. పిల్లలకు స్నాక్స్ పంపించినందుకు గ్రంధపాలకుడు డి.కోటేశ్వరరావు వారికి హదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

'టంగుటూరి'కి నివాళి

ప్రజాశక్తి -కందుకూరు : టంగుటూరి ప్రకాశం పంతులు 66వ వర్ధంతి సందర్భంగా ప్రకాశం పంతులు రోడ్డులోని టంగుటూరి ప్రకాశం పంతుల కాంస్య విగ్రహానికి ఆంధ్ర కేసరి సేవా సమితి తరపున, అభిమానులు విశేషంగా పాల్గొని శనివారం పూలమాలలు వేసి ఘన నివాళ్లర్పించారు. మజ్జిగ ట్రాఫిక్ పోలీస్ లకు, గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద అంద జేశారు. ఆంధ్రకేసరి సేవా సమితి అధ్యక్షులు ఎంవి మురళీమోహన్, ప్రధాన కార్యదర్శి ఐవి సుబ్రహ్మణ్యం, జనార్ధన స్వామి దేవాలయం చైర్మన్ రావులకొల్లు బ్రహ్మ నందం, రిటైర్డ్ ఎమ్మార్వో కేఎస్ వెంకటేశ్వర్లు, ప్రముఖ న్యాయవాది ఎం జగదీష్, ఆర్‌వి కష్ణమోహన్, నాగరాజు, సాయి, పైడిపాటి కౌండిన్య ఉన్నారు.

వికలాంగులకు వైద్య శిబిరం

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు బాలుర హైస్కూల్లో శుక్రవారం ఆలింకో సంస్థ ఏర్పాటు చేసిన డివిజన్ స్థాయి వికలాంగుల గుర్తింపు కోసం మెడికల్ క్యాంపు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సబ్ కలెక్టర్ శోభిక, డిఎస్‌పి రవిచంద్ర, ఎంఎల్ఎ మహీధర్ రెడ్డి హాజరయ్యారు. దివ్యాంగుల గుర్తింపు కోసం ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును మహీధర్ రెడ్డి ప్రారంభించారు. అధిక సంఖ్యలో వికలాంగులు రావడంతో ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి వసతుల లేమితో ఇబ్బందులు వారిని గమనించి పోలీసులను అప్రమత్తం చేశారు. అప్పటికి పరిస్థితి చక్కబడకపోవడంతో శిబిరం వద్ద అందు బాటులో ఉన్నతమ అనుచరులను, ప్రజాప్రతినిధులను, నాయకులను, దివ్యాం గులకు సేవలందించాలని పిలుపునిచ్చారు.

టిడిపి నాయకులకు సన్మానం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలంలోని నరుకూరు గ్రామానికి చెందిన సీనియర్ ఎన్‌టిఆర్ వీరాభిమాని, టిడిపి తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి, ఎంపిటిసి కొణతం రఘుబాబుకు సన్మానం జరిగింది. శనివారం తిరుపతి పట్టణంలోని ఎస్ఆర్ కన్వెన్షన్‌లో శత జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ అభిమాని, సీనియర్ టిడిపి నాయకులు రఘుబాబుకు సన్మానం జరిగింది.టిడిపి పాలిటిబ్యూరో సభ్యులు మాజీ మంత్రి సోమిరెడ్డి. చంద్రమోహనరెడ్డి, మాజీ కేంద్ర మంత్రి పనాబాక లక్ష్మి, శాసనమండలి మాజీ చైర్మన్ ఎం.ఏ షరీఫ్, తిరుపతి మాజీ శాసన సభ్యులు సుగుణమ్మ, తిరుపతి పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు గొల్ల నరసింహా యాదవ్ తదితరులు రఘు బాబును సత్కరించారు. టిడిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి. సురేంద్ర, తోటపల్లి గూడూరు మండల పార్టీ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

'కస్తూరిదేవి' ఆస్తులను పరిరక్షించుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రముఖ దాత పొణకా కనకమ్మ ధాతృత్వంతో బాలిక విద్యకోసం నగరం నడిబొడ్డులో నిర్మించిన కస్తూరిదేవి బాలికల విద్యాలయంలో ఎటువంటి అనుమతులు లేకుండా రహస్యంగా కూల్చివేస్తున్నారని, నుడా అనుమతులు తీసుకోకుండా కూల్చివేయడం అన్యాయమని, దీనిపై కలెక్టర్ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని దువ్వూరు రామిరెడ్డి విజ్ఞాన సమితి కార్యదర్శి బి.సురేంద్రనాథ్‌రెడ్డి డిమాండ్ చేశారు. నగరంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మీడియాకు కస్తూరిదేవి బాలికల విద్యాలయానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ప్రముఖ సామాజిక కార్యకర్త లక్ష్మిపాల్గొన్నారు.

జెడ్‌పిలో "స్థానిక" గళం..!

- -ఎంపి, ఎంఎల్ఎల గైర్హాజరు
- -అంతా తానైన మంత్రి "కాకాణి"
- -అధికారుల నటనా ప్రావీణ్యం

జెడ్‌పి సమావేశంలో తొలిసారి స్థానిక ప్రజా ప్రతినిధులు జెడ్‌పిటిసి, ఎంపిపిలు గళం విప్పారు. తిరుపతి, నెల్లూరు జిల్లాల నుంచి ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. జిల్లాలో అనేక ప్రజాసమస్యలున్నాయి. వీటి గురించి చర్చించాల్సిన ఎంపి, ఎంఎల్‌సి, ఎంఎల్ఎలకు సమావేశ ప్రాధాన్యత గుర్తించినట్లు కనిపించలేదు. ఇద్దరు ఎంఎల్‌సిలు, ఒక్క ఎంఎల్ఎ మాత్రమే సమావేశానికి హాజరయ్యారు. జెడ్‌పిటిసి, ఎంపిపిలు అడిగిన ప్రశ్నలకు అధికారులు చాకచక్యంగా సమాధానం చెప్పారు. తాగునీరు, రోడ్లు, జగనన్న కాలనీలు, తదితర అంశాలపై చర్చసాగింది. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అంతా తానై వ్యవహరించారు.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

జిల్లా పరిషత్ సాధారణ సమావేశం శనివారం ఉదయం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో చైర్ పర్సన్ శ్రీమతి ఆనం అరుణమ్మ అధ్యక్షతన జరిగింది. మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి,కలెక్టర్ ఎం. హరి నారాయణన్, శాసన మండలి సభ్యులు మేరుగ మురళీధర్, పర్వతరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి, గూడూరు శాసన సభ్యులు వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. సాధారణంగా ఈ సమావేశానికి ఎంపి, ఎంఎల్‌సి, ఎంఎల్ఎలు ఎక్కువమంది హాజరై జిల్లాలోని ప్రధాన సమస్యలపై మాట్లాడేవారు. ఇటీవల కాలంలో జిల్లాలోని ప్రజాప్రతినిధులకు ప్రజా సమస్యలు పట్టడం లేదు. ఐఎబి, జెడ్‌పి, డిఆర్‌సి సమావేశాలకు వచ్చే సమయం ఉండడం లేదనే విమర్శలు వస్తున్నాయి. నలుగురు ఎంపిలు, ముగ్గురు ఎంఎల్‌సిలు, పది మంది ఎంఎల్ఎలు హాజరు కావాల్సి ఉంది. అందుకోసం అధికారులు ప్రత్యేకంగా వారికి సీట్లు కేటాయించారు. ఇద్దరు ఎంఎల్‌సిలు పి. చంద్రశేఖర్‌రెడ్డి, మేరిగ మురళీ, గూడూరు ఎంఎల్ఎ వర ప్రసాద్ మినహా ఇతర ప్రజా ప్రతినిధులు హాజరుకాలేదు. ఆర్‌డబ్ల్యుఎస్, జగన్న ఇళ్ల నిర్మాణం, ఇరిగేషన్, ఆర్అండ్‌బి, విద్యుత్‌శాఖ, వ్యవసాయంపై సభలో చర్చించారు. జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు స్థానికంగా ఉన్న అనేక సమస్యలపై మాట్లాడారు. కలువాయి జెడ్‌పిటిసి అనిల్‌కుమార్‌రెడ్డి తన ప్రాంతంలోని తాగునీరు, జగనన్న ఇళ్ల నిర్మాణం, గురించి మాట్లాడారు. ఉపాధి హామీ నిధులు మంజూరు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్నారన్నారు. అర్అండ్‌బి రోడ్లు ఆక్రమణ జరిగినా అధికారులు పట్టించుకోవడంలేదని సభ దృష్టికి తీసుకొచ్చారు. మంత్రి కాకాణి గొవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సైదాపురం జెడ్‌పిటిసికి ఇటీవల అక్కడ జరిగిన అవమానంపై సభలో ప్లేకార్డు ప్రదర్శించారు. మంత్రి కలుగ చేసుకొని ప్రోటోకాల్ పరిశీలించి తప్పుచేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని జెడ్‌పి సిఇఒను ఆదేశించారు. కొండాపురం, కలువాయి, అనంతసాగరం, కావలి, కలిగిరి ప్రజాప్రతినిధులు తమ ప్రాంతాల్లోని రోడ్లు, జగనన్న కాలనీల, అధ్వానంగా సాగుతున్నాయని, ప్రజలు రోడ్లతో అనేక ఇబ్బందులు పడుతున్నారని సమావేశంలో ప్రస్తావించారు. తాగునీరు ఇబ్బందులు ప్రశ్నించారు. కలిగిరి -హసనాపురం, కావలి-తుమ్మలపెంట, రాజుపాళెం- ఇస్కపల్లి, ప్రాంతాల్లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నాయని స్థానిక ప్రజాప్రతినిధులు చెప్పగానే త్వరగా పూర్తి చేస్తామంటూ ఆర్అండ్‌బి ఎస్ఇ గంగాధర్ తెలిపారు. ఓ వైపు కాంట్రాక్టర్లు పనులు చేయడానికి ముందుకురావడం లేదనే ప్రచారం సాగుతోంది. నాలుగు సంవత్సరాల నుంచి నిధుల కొరతతో రోడ్లు అధ్వానంగా ఉంటే పట్టించుకొని అధికారులు సమావేశంలో మాత్రం రేపే ప్రారంభించి, పూర్తిచేసేలా నటించారని ప్రజా ప్రతినిధులు గుసగుసలాడుకోవడం కనిపించింది. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కలెక్టర్ హరినారాయణ వివిధ విషయాలపై మాట్లాడారు. సీనియర్ ప్రజాప్రతినిధులు సమావేశానికి రాకపోవడం విమర్శలకు తావిచ్చింది.

సిఎం జగన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు -కాకాణి

మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, . రాష్ట్ర చరిత్రలో ప్రతి పేద వాడి సొంటింటి కల నెరవేర్చేలా అర్హులైన ప్రతి పేద కుటుంబానికీ రాష్ట్ర వ్యాప్తంగా ఒకే సారి ఇళ్ల స్థలాలతో పాటు ఇల్లు నిర్మించి అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి దక్కుతుందన్నారు. జిల్లాలోని అన్నీ మండలాలను నుడా ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, తిరుపతి జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ శ్రీనివాస రావు, జిల్లా పరిషత్ సిఇఒ చిరంజీవి, ఆప్కాప్ ఛైర్మన్ అనీల్ బాబు, విజయ డైరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు :అదాని కష్ణపట్నం పోర్టు కృషి చేస్తుందని జిల్లా పర్యావరణ శాఖ ఇంజినీర్ రాజశేఖర్ తెలిపారు. శనివారం కష్ణపట్నం పోర్టు ఉద్యోగులు, కార్మికులు కష్ణపట్నం సముద్రతీరంలో వ్యర్థాల తొలగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా పర్యావరణ శాఖ, అటవీ శాఖ, ఆదాని కష్ణపట్నం పోర్టు సహకారంతో బీచ్ క్లీనింగ్ కార్యక్రమాన్ని 500 మందితో నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛ సాగర్ - సురక్ష సాగర్, నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అటవీ శాఖ సెక్షన్ అధికారి జేవిఆర్ ప్రసాద్, సుధ,పోర్ట్ డ్రై కార్గో హెడ్ మనిష్ దావే, పోర్టు సెక్యూరిటీ హెడ్ వెంకటేష్ భాస్కరన్, అడ్మిన్ ఏజీఎం గంగా సతీష్, పోర్ట్ ఎన్విరాన్మెంట్ ఏజీఎం విజయ్ ఫైనాన్స్ హెడ్ గుడివాడ శ్రీకాంత్, హెచ్ ఆర్ డీజీఎం సిహెచ్ శ్రీనివాస్ ఈ హెచ్ ఎస్ ఏజీఎం వేణుగోపాల్ రెడ్డి, మనోహర్ బాబు, రామానంద్ యాదవ్ ,అపర్ణ ,కనక లక్ష్మి, పద్మావతి,పుచ్చలపల్లి శ్రీనివాసులు, రాజేష్ యాదవ్ పాల్గొన్నారు.

చేనేత పార్కు ఏర్పాటు చేయాలి

ఎపి చేనేత కార్మిక సంఘం

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక గాంధీనగర్ ప్రాంతంలోని ఆప్కో స్థలంలో చేనేత పార్కు ఏర్పాటు చేసి చేనేతలను ప్రోత్సహించాలని ఎపి చేనేత కార్మిక సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శనివారం నగరంలోని జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. జిల్లా కన్వీనర్ కటికాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్పొరేట్ విధానాల వల్ల చేనేత పరిశ్రమ సంక్షోభంలో చిక్కుందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేనేతపై జిఎస్‌టి విధించడమే కాకుండా 2022లో చేనేత పరిశ్రమకు అవసరమైన నూలు , పట్టు ధరలు వంద శాతం పెంచడం దారుణమన్నారు. చేనేతకు కేటాయించిన 11 రకాల రిజర్వేషన్లు ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. ప్రతి చేనేత కార్మికుడికి అంత్యోదయ కార్డు అందజేయాలన్నారు. అనంతరం చేనేత, జౌళి శాఖ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. గుంజి దయాకర్, పముజుల శుభ కుమార్ ,పద్వి ,చిన్న ,బాలాజీ, కే వెంకట రమణ య్య ,చెప్పరం సుధాకర్ ,కన్నా మురళి, ఆకురాతి లక్ష్మీకాంతం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కటికాల వెంకటేశ్వర్లు

విరాళం అందజేత

కందుకూరు :కందుకూరు శ్రీదేవి భూదేవి సహిత శ్రీ స్కందపురి జనార్ధన స్వామి ఆలయ రాజగోపుర నిర్మాణానికి నీటిపారుదల శాఖ ఇంజనీరు ప్రసాద్ వారి భార్య సౌమ్య రూ.5116లు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి చేతుల మీదుగా ఆలయ చైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందానికి అందజేశారు. శాసనసభ్యులు మహీధర్ రెడ్డి మాట్లాడుతూ జనార్ధన స్వామి ఆలయ రాజగోపుర నిర్మాణం శరవేగంగా కొనసాగుతుందని భక్తులు తమ వంతు విరాళాలు అందజేస్తున్నారని తెలిపారు. ఆలయ ఈవో బైరాగి చౌదరి పాల్గొన్నారు.

కందుకూరు అంకమ్మ తల్లి దేవస్థానం పునర్నిర్మాణం కొరకు శాసనసభ సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి, భక్తులు పర్యవేక్షణలో పునర్నిర్మాణ కార్యక్రమం శరవేగంగా జరుగుతోంది. కోవూరు రోడ్డులో విజ్ఞాన్ విహార్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ ఘట్టమనేని హరిబాబు భార్య భారతి శనివారం అంకమ్మ తల్లి దేవస్థాన పునర్నిర్మాణం కొరకు దేవస్థానంలో రూ.25,116 అమ్మవారి కానుక సమర్పించారు. యెనిమిరెడ్డి వెంకట రెడ్డి, ఆవుల మాధవరావు, గుర్రం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

తోటపల్లిగూడూరు : మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమని ఎస్ఐ ఇంద్రసేనా రెడ్డి సూచించారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు శనివారం ఆయన తోటపల్లిగూడూరు మండలం నరుకూరు సెంటర్ ఆటో కార్మికులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగించారు. ఎస్ఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడిపితే తమ ప్రాణాలతో పాటు రోడ్డుపై ప్రయాణించే వారి ప్రాణాలకు కూడా ప్రాణ హాని కలుగుతుందన్నారు. తాగి వాహనం నడుపుతూ మొదటి సారి పోలీ సుల కు చిక్కితే రూ.10 వేల వరకు ఫైన్ పడుతుందని ఇంద్రాసేన రెడ్డి తెలి పారు. నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా మాట్లాడుతూ ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి చేసిన సూచనలు మేరకు ఆటో కార్మికులు నడుచుకోవాలని సూచించారు. నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు పి మురళి, నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు నాశిన పరశు రామయ్య, ట్రెజరర్ శివ, కామేష్, భాష, రఘు, ఎన్. వెంకటేష్ పాల్గొన్నారు.

ట్రైనీ డిప్యూటీ కలెక్టర్‌కు శిక్షణ

ప్రజాశక్తి -పొదలకూరు :కొత్తగా ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన మహేష్ అల్కతూర్ కు పొదలకూరు ఎంపిడిఒ నగేష్ కుమారి ఆధ్వర్యంలో రెండు వారాల పాటు శిక్షణ పొందాల్సిందిగా శనివారం కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామ స్థాయిలో గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ పనితీరు అంశం పై పూర్తిస్థాయిలో శిక్షణ ఉంటుందని ఎంపిడిఒ తెలిపారు.

జూనియర్ ఎన్‌టిఆర్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - పొదలకూరు : సినీనటుడు జూనియర్ జన్మదినోత్సవ వేడుకలు శనివారం పట్టణంలోని పంచాయతీ బస్టాండ్ సెంటర్‌లో మండల జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల ఆధ్వర్యంలో స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లో కేక్ కటింగ్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. బాణా సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. సుమారు 1000 మందికి అన్నదానం చేశారు. జూనియర్ ఎన్‌టిఆర్ అభిమానులు గంగవరపు వేణు గోపాల్ రెడ్డి, ఛత్రపతి, మస్తాన్ బాబు, ఛత్రపతి.రఘు, సాదం గిరీష్, గాలి.వెంకట రమణ, మలినేని.వెంకటేష్ ,అమర్తలూరు రాజ్ కుమార్ ,చేమికల వెంకటేష్, బి మనోజ్ కుమార్, కాసా వెంకట్ ,కాసా రమణ, అదాల మురళీ రెడ్డి, పులిపాటి సాయితేజ, సోరకొండ జయకష్ణ,సాహుల్ ,సంకు.తేజ,సొరకొండ.పవన్ పాల్గొన్నారు.

రీసైక్లింగ్ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి -నెల్లూరు :గృహాలలో వాడకంలో లేని నిరుపయోగ ప్లాస్టిక్, పాత పుస్తకాలు, దుస్తులు, చెప్పులు వంటి వస్తువులను నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్.ఆర్.ఆర్ కేంద్రాల్లో అందజేస్తే రీ సైక్లింగ్ ప్రక్రియ ద్వారా పునరుత్పాదకం చేస్తామని కమిషనర్ వికాస్ మర్మత్ వెల్లడించారు. శనివారం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక 46 వ డివిజను గాంధీ బొమ్మ కూడలిలోని స్వతంత్ర పార్క్ ప్రాంగణంలో రీసైక్లింగ్ కేంద్రాన్ని కమిషనర్ ప్రారంభించారు. స్థానిక కార్పొరేటర్ వేలూరు మహేష్, నేతాజీ సుబ్బారెడ్డి, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, అదనపు కమిషనర్ శర్మద, ఎస్.ఈ సంపత్ కుమార్, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, ఇఇ చంద్రయ్య, డి.ఈ సురేష్, ఎఇ మాధవి, సచివాలయాల శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

సచివాలయంలో కమిషనర్ తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు :నగర పాలక సంస్థ రూరల్ నియోజకవర్గ పరిధిలోని స్థానిక 30/3 కొండాయ పాళెం డొంక, 31/3 కుమ్మర గుంట వార్డు సచివాలయాలను కమిషనర్ వికాస్ మర్మత్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయాన్ని ఇన్స్‌పెక్షన్ రిజిష్టరు, నోటీసు బోర్డు, హాజరు రిజిస్టరు, స్పందన రిజిష్టరులతో పాటు వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు.

ఐక్య ఉద్యమాలతో సమస్యలు పరిష్కారం

నెల్లూరు : ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కారం కావాలంటే అనుబంధ సంఘాలన్ని కలిసి ఐక్యఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని, అందుకు అందరూ సిద్ధం కావాలని ఏపిజిఈఎ జిల్లా అధ్యక్షులు వై.రమణారెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం ఆవరణంలో ఏపిజిఈఎ అనుబంధ సంఘాల సమావేశం నిర్వహించారు.అనుబంధ సంఘాల నాయకులు హాజరు కాగా ఏపిజిఈఎ జిల్లా అధ్యక్షులు వై. రమణారెడ్డి అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ ఏపిజిఈఎ రాష్ట్ర నాయకత్వం అన్ని జిల్లాలు పర్యటించి ఉద్యోగుల పక్షాన న్యాయం కోరుతూ రూపొందించిన ఉద్యమ కార్యాచరణకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

ప్రజాశక్తి-వింజమూరు

మండల పరిధిలోని ఊటుకూరు పంచాయతీలో మహాత్మా గాంధీ ఉపాధిహామీ పనులను ఎపిడి మృదుల పరిశీలించారు. ప్రతి ఒక్కరి జాబ్ కార్డును పరిశీలించి, రిజిస్టర్ తనిఖీ చేశారు. ఉపాధి హామీ పనులకు కూలీలకు సరైన సదుపాయాలు కల్పించడం లేదని గ్రామస్తులు చెప్పడంతో ఆమె ఫీల్డ్ అసిస్టెంట్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కూలీలు ఉదయం 8 గంటల నుంచి 11:00 వరకు పని చేయించుకొని వారికి కనీసం మంచినీళ్ల ఓఆర్ఎస్ ప్యాకెట్లు మజ్జిగ లాంటివి అందించడం లేదని, దాంతో ఉపాధి కూలీలు సరిగా పట్టించుకోవడం లేదని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తున్నదన్నారు. ఉదయం 10 గంటల నుంచి 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉండగా వారికి సరైన సదుపాయాలు కల్పించడం లేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎపిఒ,టిఎ, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కావలి

జూనియర్ ఎన్‌టిఆర్ 40వ జన్మదినం సందర్భంగా శనివారం కావలి రూరల్ మండలం, ఉమ్మడివరప్పాడు గ్రామ జూనియర్ ఎన్‌టిఆర్ అభిమానులు, కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు కేకును కట్టించి సంబరాలు చేసుకున్నారు. భారీ కేక్‌ను కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. ఆయనతో కలిసి రూరల్ మండల టిడిపి నాయకులంతా జూనియర్ ఎన్‌టిఆర్‌కు హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో రూరల్ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, ముఖ్య నాయకులు అరగల రాములు, మంచాల ప్రసాద్, ఉప్పాల మాలకొండయ్య, నారాయణ, అహ్మద్, రఫీ, దినేష్, తిరుపతి స్వామి, మస్తాన్, పెంచులు వెంకటేశ్వర్లు, నాసిన ప్రసాద్, కళ్యాణ్, సింహాద్రి, మాలకొండయ్య, మహేష్, రమణయ్య, అజయ్, చక్రపాణి, కొమరం ప్రసాదు, మధు, పవన్, చందు, మోర్ల శ్రీనివాసులు, పవన్, తాతా నారాయణ, ఉప్పాల మురళి, దేవి కుమార్, శెట్టి, నాగరాజు, వెంకటేశ్వర్లు, నందమూరి వంశాభిమానులు పాల్గొన్నారు.

జూనియర్ నందమూరి తారక రామారావు 40వ జన్మదిన సందర్భంగా కావలి పట్టణ ఎంఎల్ బేకరి సెంటర్లో కావలి టౌన్ వైడ్ ఎన్‌టిఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మ దిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్.టి.ఆర్. ఫ్యాన్స్, జగదీష్, సాయి, విజయ్, బాలకృష్ణ, ప్రసన్న కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్.టి.ఆర్.ఫ్యాన్స్ మురళి.మోహన్, కృష్ణ, అఖిల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

స్టాక్‌పాయింట్ వద్ద తనిఖీలు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం ఆర్.సి.ఎం హై స్కూల్లో ఉన్న స్టాక్ పాయింట్‌ను శనివారం జెడి ప్లానింగ్ సమగ్ర శిక్షణ రాష్ట్ర పరిశీలన అధికారి సి హెచ్ వాసుదేవరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ మేరకు జగనన్న విద్య కానుక 4 వ దశం కింద వచ్చిన విద్యార్థుల స్కూల్ బ్యాగ్‌లు, బెల్టు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న పాఠశాలలకు విద్యార్థులకు అవసరమైన స్కూల్ బ్యాగులు, బెల్ట్, దుస్తులు, పుస్తకాలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని తెలిపారు. కార్పొరేట్ స్కూల్‌కి దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణతలో మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను పొందిన విద్యార్థులకు ప్రభుత్వ జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ర్యాంకులను సాధించారని, రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు నాడు-నేడు పథకం కింద పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్దే అద్భుతమైన వాతావరణాన్ని కల్పించారని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలన్నారు. కార్యక్రమంలో ఐటిడిఎ, ఎఎంఒ, వై.శాంతకుమారి, ఎంఇఒ జయంత్ బాబు, సిబ్బంది ఉన్నారు.

డాక్టర్ ఆవుల వినీత్‌కు అవార్డు ప్రదానం

ప్రజాశక్తి-కావలి

డాక్టర్ వైఎస్ఆర్ సంచార పశుఆరోగ్య సేవ నెల్లూరు జిల్లా కావలి వైద్యులు డాక్టర్ ఆవుల వినీత్‌కు రాష్ట్ర స్థాయి అవార్డు ప్రదానం చేశారు. ఈ సంచార వైద్య సేవలు ప్రారం భించి 19 తేదీ నాటికి ఏడాది కాగా.సేవలు ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆశయాలు నెరవేర్చే క్రమంలో భాగంగా సేవలు అందించిన విధానం వైద్య విధానం తీరు సామర్థ్యం సంస్థ ఈ ఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ సిఒఒ రామకృష్ణవర్మ ఆధ్వర్యంలో పర్యవేక్షణ గావించి వైద్యున్నిలతో చూపిన ప్రత్యేక శ్రద్ధ, చేసిన వైద్య వివరాలు పరిశీలించి, ఈ ఎంపిక చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డైరెక్టర్ ఆఫ్ పశుసంవర్ధక శాఖ ఆర్ అమరేంద్ర కుమార్, ఈ ఎం ఆర్ ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ సి. ఒ. ఒ. రామకృష్ణ వర్మ, ఎన్‌టిఆర్ కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్సు గన్నవరం అసోసియేట్ డీన్ డాక్టరు బి శ్రీదేవి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. తనకు సహకరించిన కావలి డిప్యూటీ డైరెక్టర్ రమేష్ నాయక్, ఏడి మంగేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు.

ట్రాఫిక్ సమస్యను పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పట్టణంలోని ప్రధాన ట్రాఫిక్ సమస్యగా ఉన్న సోమశిల రోడ్డు ప్రాంతాన్ని ఆత్మకూరు డిఎస్‌పి కోటారెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగేశ్వరరావు, స్థానిక ఎస్ఐ శివశంకరరావు, మున్సిపల్ శాఖ ఇతర అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఇక్కడి సమీపంలో ఉన్న షాపుల యజమానులకు మీ షాపుల ఎదుట ఎటువంటి బోర్డులు గానీ వాహనాలు గానీ ఉంచరాదని సూచించారు. ఆక్రమిత ప్రాంతాలను త్వరలో తొలగిస్తామని ఈ సందర్భంలో కమిషనర్ నాగేశ్వరరావు తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణకు అడ్డంకులు కల్పిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని డిఎస్‌పి కోటారెడ్డి హెచ్చరించారు. వీరు సోమశిల రోడ్డు సెంటర్ నుండి ఆర్‌టిసి డిపో వరకు పరిశీలించారు. మున్సిపల్ ఏఇ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

ఆదరణ కేంద్రానికి మంచాలు వితరణ

ప్రజాశక్తి-బిట్రగుంట : కావలి రుద్రకోట వాస్తవ్యులు ఉపాధ్యాయులు వల్లెపు క్రిష్ణమోహన్ బోగోలు మండలం ముంగమూరు రోడ్డు జాతీయ రహదారి పక్కన ఉన్న భావన ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలోని అనాధలకు రూ.8వేల విలువైన రెండు మంచాలను శనివారం వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా క్రిష్ణమోహన్ మాట్లాడుతూ గతంలో ఆదరణకేంద్రానికి తనవంతు సహాయంగా టీవీ వితరణగా ఇవ్వడాని, ప్రతి సంవత్సరం తనవంతు సహాయం అందజేస్తానన్నారు. ఆదరణ కేంద్రంలో నిస్సహాయతతకు సేవలందిస్తున్న సింహాద్రి, భావని సేవలను ప్రశంసిస్తున్నామ న్నారు. ఈ సందర్భంగా ఆదరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కట్టెపల్లి సింహాద్రి మాట్లాడుతూ ఆదరణ కేంద్రంలోని వారికి మంచి మనసుతో సహాయం చేస్తున్నందుకు క్రిష్ణమోహన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణ తుఫాన్ నగర్‌కు చెందిన నిరుపేద ఒంటరి మహిళ ఆయేషా గత రెండు నెలలుగా పిత్తాశయంలో రాళ్లు, ఎంటోగ్రామ్ సమస్యలతో బాధపడుతూ రెండు రోజుల క్రితం నెల్లూరులో ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో అడ్మిట్ ఆపరేషన్ చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను ఆదుకోవాలనే ఉద్దేశంతో శనివారం సంయుక్త సేవాసంస్థ ద్వారా సంస్థ సభ్యుల సహకారంతో రూ.13 వేల నగదు, 25కిలోల బియ్యాన్ని, నిత్యావసర సరుకులు, బియ్యాన్ని ఆయేషా ఇంటికి వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, సభ్యులు గంధం ప్రసన్నాంజనేయులు, ఎంవిఎస్ ప్రసాద్ రావు, డేగకొండ విజయ్ కుమార్ లు పాల్గొని అందజేశారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ ఆయేషాగారికి తెలియజేసిన వెంటనే స్పందించి సహాయం అందజేసిన డాక్టర్ డి.కిశోర్, ఎం.ఆజిత్ బాబు, గంధం ప్రసన్నాంజనేయులు, కె.శ్రీనివాసరావు, శాంతి వర్ధన్, పొన్నాడ చెంచయ్య, ఎ.శ్రీనివాసులు, ఒ.గుప్తరాజ, వేమూరు.సురేష్, బాబు, ఎమ్ఎన్ ప్రసాద్ రావులకు ధన్యవాదాలు తెలిపారు. ఆయేషా మాట్లాడుతూ తన సమస్యను సంయుక్త సేవాసంస్థకు తెలియజేసిన వెంటనే స్పందించారన్నారు.

కామాక్షితాయికి కాసుల హారం బహూకరణ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : బుచ్చిరెడ్డిపాలెం శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం, జొన్నవాడ క్షేత్రం, సంగం మండలం, వంగల్లు వాస్తవ్యులు లేబూరు అలివేలమ్మ సుష్మిత దంపతులు శ్రీ కామాక్షితాయి అమ్మవారికి సుమారు 79 గ్రాముల విలువైన బంగారు లక్ష్మి కాసుల హారం భక్తితో సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ పుట్ట లక్ష్మి సుబ్రహ్మణ్యం నాయుడు దేవస్థాన కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు దాతలకు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం కల్పించి, ప్రత్యేక పూజలు చేయించారు. కార్యక్రమంలో ఇఒ. పుట్ట లక్ష్మి సుబ్రహ్మణ్యం నాయుడు, సహాయ కమిషనర్ డబ్బుగుంట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడుపై వైసిపి విమర్శలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలు పథకాల ద్వారా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ముఖ్యంగా అర్హులందరికీ ఇళ్ల మంజూరు చేసే క్రమంలో వైఎస్ఆర్ జగనన్న కాలనీల్లో ఇళ్ల స్థలాలు కేటాయిస్తుంటే వాటిని చూసి ఓర్వలేక చంద్రబాబు నాయుడు ప్రేలాపనలు చేస్తున్నారని వైసిపి నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. ఆత్మకూరు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి సూచనలతో పట్టణంలోని ఎంఎల్ఎ మేకపాటి క్యాంపు కార్యాలయంలో శనివారం పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 6 అంకణాల స్థలం శవాలు పాతి పెట్టడానికా.. అని చంద్రబాబు విమర్శించడం ఆయన రాజకీయ అజ్ఞానానికి నిదర్శనమన్నారు. తాను రెండు ఎకరాలు కలిగిన పేదవాడినని చెప్పుకొనే చంద్రబాబు నాయుడు పేదలనే విమర్శించడం అన్యాయమన్నారు. ఆయన అసంపూర్తిగా నిర్మించిన టిడ్కో భవనాల్లో లబ్ధిదారులకు ఎన్ని అంకణాల్లో ఇళ్లు నిర్మించారని వారు ప్రశ్నించారు. అర్ధాంతరంగా నిర్మాణాలు వదిలేసిన టిడ్కో ఇళ్లను జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తున్న విషయం బాబుకు కనిపించడం లేదా అని వారు తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రానికి 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేశానని చెప్పుకుంటున్న చంద్రబాబు తన స్థాయిని దిగజార్చుకొని మాట్లాడడం సిగ్గు చేటన్నారు. రాష్ట్రంలో 30 లక్షల ఇళ్లు మంజూరు చేసిన ఘనత దేశంలోనే అత్యధికంగా ఇళ్లుగానీ, ఇళ్ల స్థలాలుగానీ పారదర్శకంగా పంపిణీ చేసింది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమేనని కేంద్రం కితాబిచ్చిన విషయం బాబు గుర్తించాలని వారు కోరారు. డిప్రెషన్లో నోటికొచ్చినట్లు మాట్లాడడం సరికాదని హెచ్చరించారు. అమరావతిలో ఇళ్ల స్థలాలు కేటాయిస్తే మురికివాడలా తయారవుతాయని పేదలను కించపరిచేలా బాబు మాట్లాడడం తగదని హితవు పలికారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా వెంకటగిరి సమీపంలోని జయంపు గ్రామంలో దళితులకు చెందిన భూమిని చంద్రబాబు ఆక్రమించిన విషయం వాస్తవం కాదా అని వారు ప్రశ్నించారు. అసలైన పేదలను గుర్తించి లేఅవుట్లు ఏర్పాటు చేసి అందరితో సమానంగా వేలాది మంది దళితులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తుంటే హర్షించాల్సింది పోయి ఇష్టారాజ్యంగా బాబు మాట్లాడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని వారు హెచ్చరించారు. రాష్ట్రంలో సొంత ఇళ్లులేని వారు ఉండకూడదనే లక్ష్యంతో వైఎస్ జగనన్న ఇళ్ల స్థలాలు కేటాయిస్తున్నారని ఆ లక్ష్యం నెరవేరేలా తాము వెన్నంటే ఉంటామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వెంకట రమణమ్మ, వైస్ చైర్మన్ షేక్ సర్దార్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు కొండా వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు పొడమేకల పెంచలయ్య, శివకోటారెడ్డి, వైసిపి నాయకులు సయ్యద్ జమీర్, కొప్పోలు చిన్నపరెడ్డి, జైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైసిపి నాయకులు

ఉపాధి కూలీలకు నీడ

– ప్రజాశక్తి కథనానికి స్పందనగా టెంట్లు ఏర్పాటు

ప్రజాశక్తి-వరికుంటపాడు

ప్రజాశక్తిలో వచ్చిన కథనం మేరకు ఎంపిడిఒ విజయ భాస్కర్ రావు ఆదేశాలతో మహాత్మా గాంధీ ఉపాధి హామీ కూలీలకు ఎపిఒ శ్రీనివాసులు టెంట్లను ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. శనివారం మండల పరిధిలోని జడదేవి గ్రామంలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీలు చేపడుతున్న పనులను ఆయన పరిశీలించారు. కచ్చితంగా కూలీలు పనిచేసే సమయంలో నీడ కోసం కచ్చితంగా టెంట్లను ఉపయోగించాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. వడదెబ్బ నివారణకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను కూలీలకు అందజేశారు. మెడికల్ కిట్ కూలీలకు పని ప్రదేశంలో అందుబాటులో ఉంచామన్నారు. ఎంపిడిఒ ఆదేశాల మేరకు అన్ని గ్రామ పంచాయతీల్లో ఈ సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు.

ప్రజలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న సిబ్బంది

ప్లాస్టిక్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి-మర్రిపాడు

జిల్లా ఫారెస్ట్ అధికారి ఆదేశాల మేరకు మిషన్ లైఫ్‌లో భాగంగా స్థానిక గ్రామ సచివాలయంలో ప్లాస్టిక్ వాడకంపై అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ అధికారి రవీంద్రబాబు ప్రజలకు అవగాహన కల్పించి, వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజువారీ దినచర్యల్లో భాగంగా ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని సూచించారు. ఇంధనం వాడకాన్ని తగ్గించి, ఎలక్ట్రానిక్ వాహనాలను ఉపయోగిస్తూ పెట్రోల్ డీజిల్ వాడకాన్ని తగ్గించాలన్నారు. ఇళ్లలో వాడే విద్యుత్‌ను ఆదా చేయాలన్నారు. కార్యక్ర మంలో మండల వ్యవసాయాధికారి రామ్మోహన్, ఉపసర్పంచ్ చెన్నపనాయుడు, పంచాయతీ కార్యదర్శి సికిందర్, ఎఫ్‌బిఒ మల్లికార్జున, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

సుబ్బరాయుడుకు డాక్టరేట్

ప్రజాశక్తి - కావలి

కావలి జవహర్‌భారతి డిగ్రీ కళాశాలలో కామర్స్ అధ్యాపకుడుగా పని చేస్తున్న చల్లకొలుసు సుబ్బరాయుడుకు విక్రమసింహపురి యూనివర్శిటీ కామర్స్ విభాగం నుండి డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. కావలి వివిఎస్‌యు పిజి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చిలుమూరు శ్రీనివాసరావు పర్యవేక్షణలో "శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలలో మహిళా వ్యాపారవేత్తలకు ఉండే అవకాశాలు, సవాళ్లు" అనే అంశంపై పరిశోధన గావించి, సిద్ధాంత వ్యాసం సమర్పించినందుకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు వి.ఎస్.యూనివర్సిటీ ఎరీక్షల నిర్వహణాధికారి డాక్టర్ ఆర్.ప్రభాకర్ ప్రకటనలో తెలిపారు. ఈ సిద్ధాంత వ్యాసం కొత్తగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలలోకి ప్రవేశించిన ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలకు సమాచార పరంగా ఒక కరదీపికలా ఈ సిద్ధాంత వ్యాసం ఉపయోగపడుతుందని పలువురు మేధావులు కొనియాడుతున్నారు. జవహర్‌భారతి పూర్వవిద్యార్థి అధ్యాపకుడు అయిన సుబ్బరాయుడు "తను ఈస్థాయికి రావడానికి కారణం ప్రత్యక్షంగా, పరోక్షంగా విశ్వోదయ విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి చల్లని ఆశీస్సులు, విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి హృదయపూర్వక సహకారం, జవహర్ భారతి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకరరెడ్డి నిరంతర ప్రోత్సాహం ఎప్పటికీ మరువలేనిదని తెలియజేశారు. జెబి ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది డాక్టరేట్ పొందిన సుబ్బరాయుడును అభినందించారు.

పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి గుండెమడకల క్లస్టర్‌కు చెందిన రైతులు 732పొగాకు బేళ్లను రైతులు వేలం కేంద్రానికి తీసుకురాగా, వీటిలో 715బేళ్లను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్తులు కొనుగోలు చేశారనివేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. వివిధ కారణాలతో 05పొగాకు బేళ్లను తిరస్కరించారన్నారు. అధిక బరువుతో ఉన్న 12పొగాకు బేళ్లను వేలానికి తిరస్కరించారని తెలిపారు. వీటిలోఎన్ ఎస్ 04సి ఆర్01ఉన్నాయని, కిలో పొగాకు గరిష్ట ధర రూ.200 కాగా కనిష్ఠ ధర రూ.180, సగటు ధర రూ.199.64 నమోదు కాగా, వేలంలో 13మంది కంపెనీ వ్యాపారస్థులు పాల్గొన్నారన్నారు.

శ్మశానంలో సదుపాయాలు కల్పించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

ముస్లిముల శ్మశాన వాటికలో సరైన సదుపాయాలు కల్పించాలని జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ షేక్. గడియాల్చి ఎస్థాని, ఉప సర్పంచ్ షేక్.ముర్తుజా హుస్సేన్ పేర్కొన్నారు. శనివారం వారు మాట్లాడుతూ ఉదయగిరి పట్టణంలోని గండిపాళెం రోడ్డు పక్కన ఉన్న ముస్లిం శ్మశాన వాటిక రాజుల కాలం నుండి వాడుకలో ఉన్నదని. ఈ శ్మశాన వాటికలో సరైన సదుపాయాలు లేక ముస్లిములు చాలా ఇబ్బందిపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ శ్మశానవాటికలో ముళ్లపొదలు పెరిగి విషసర్పాలు తిరుగుతూ ఉండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారన్నారు. జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు స్పందించి శ్మశాన వాటికలో రోడ్డు, కరెంటు, నీటి సౌకర్యం కలిగించేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు.

దాహార్తిని తీర్చండి సారూ..!

ప్రజాశక్తి-ఉదయగిరి

డెల్టా జిల్లాలోని ఉదయగిరిలో నీటి దాహార్తిని తీర్చండి సారూ.. అంటూ జెడ్‌పి కోఆప్టెడ్ సభ్యులు షేక్ గాజుల తాజుద్దీన్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం నెల్లూరు జెడ్‌పి సర్వసభ్య సమావేశంలో జెడ్‌పి చైర్మన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో తాజుద్దీన్ మాట్లాడుతూ సురక్షిత మంచినీటి సరఫరా చేయాలని కోరారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లైయినా, అంతా అభివృద్ధి చేసేశామని నియోజకవర్గం ప్రాతినిధ్యం వహించిన ముగ్గురు ఎంఎల్ఎలు గెలిచిన ఉదయగిరిలో మూడు, నాలుగు రోజులకు ఒకసారి నీళ్లు దురదృష్టకరమన్నారు. 50 ఏళ్ల ముందు మూడు వేల మందికి ఏర్పాటు చేసిన మంచి నీటి పారుదల సౌకర్యం నేటికీ 30వేల మందికి కొనసాగడం, కోట్ల రూపాయల మేర ఉదయగిరి కొలను అభివృద్ధి చేసేశామని చెప్పి ఆనకట్టలో ఉన్న మంచినీటి బోర్లను ధ్వంసం చేసిన స్థానిక శాసనసభ్యులను ఇంకా అభివృద్ధి చేస్తామని నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన మరో ఇద్దరు ఎంఎల్ఎలు నీటి శాశ్వత పరిష్కారం చూపడం మరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి నియోజకవర్గ కేంద్రం ఉదయగిరిలో రోజూ నీళ్లు అందించే చర్యలు తీసుకోవాలని రెండు చేతులు జోడించి వేడుకుంటున్నట్లు తెలిపారు. మంత్రి గోవర్ధన్‌రెడ్డి తక్షణం పరిష్కరించాలని సంబంధిత ఎస్ఇని ఆదేశించడం కొసమెరుపుగా మారింది.

జెడ్‌పి సమావేశంలో మాట్లాడుతున్న తాజుద్దీన్

నిర్మాణాలు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

జగనన్న ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని శకునాలపల్లి సచివాలయం పరిధిలో జగనన్న ఇళ్ల నిర్మాణం చేపడుతున్న లేవుట్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంత మంది లబ్ధిదారులకు త్వరగా తమ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని ఇంకా మొదలు చేయని వారు త్వరగా నిర్మాణాలు చేపట్టాలని పలు సూచనలు చేశారు. నిర్మాణాలు చేపట్టే వరకు విడతల వారీగా నగదు అందుతున్నాయని తెలిపారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు త్వరగా జియో టాకింగ్ చేసి నిర్మాణాలను చేపట్టి టార్గెట్ పూర్తి చేయాలన్నారు. అనంతరం శకునాలపల్లి సచివాలయంను పరిశీలించి సిబ్బంది 100శాతం బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి అన్నారు. మధ్యాహ్నం 3 నుండి 5 స్పందన కార్యక్రమం జరగాలని ఎవరు కూడా ప్రభుత్వ పనులకు సంబంధించి పెండింగ్ పెట్టుకోవద్దని సర్వేలు వస్తే 100శాతం త్వరగా చేయించాలన్నారు. ముఖ్యంగా వాలంటీర్లు బయోమెట్రిక్ హాజరు వేయాలని ప్రజలపై మంచిగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మండల కో-ఆర్డినేటర్ గాజుల ఇమ్రాన్, పంచాయతీ కార్యదర్శి కరీముల్లా, ఖాదర్ కరిమూల్లా, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

హెచ్‌ఎంలకు పుస్తకాలు అందజేత

ప్రజాశక్తి-ఉదయగిరి

సెలవుల్లో సరదాగా అనే పుస్తకాలను ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఎంఇఒ షేక్ మస్తాన్ వలీ అందజేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ 3,4,5 తరగతులు ఉన్న ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సహోపాధ్యాయులు సమ్మర్ యాక్టివిటీస్‌కు సంబంధించిన సెలవుల్లో సరదాగా పుస్తకాలు తీసుకుని వెళ్లి ఆయా తరగతుల విద్యార్థులకు అందజేసి తగిన మార్గదర్శనం చేయమని తెలిపారు. పాఠశాల పునప్రారంభం రోజున విద్యార్థులు చేసిన కృత్యాలను ఉపాధ్యాయులు పరిశీలించి సరి చూడవలసి ఉంటుందన్నారు. పాఠశాల లేదా తరగతి వారీగా వాట్సాప్ ఏర్పాటు చేసిన ఆ గ్రూపు ద్వారా విద్యార్థులను ప్రోత్సహించే విధంగా ప్రధానోపాధ్యాయులు చూడాలన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో రక్తహీనత, ఐరన్ లోపం వంటి సమస్యలను నిర్మూలించి పౌష్టికఆహారం అందించాలనే ఉద్దేశంతో పాఠశాలలో పంపిణీ చేస్తున్న రాగి జావకు సంబంధించిన స్టీలు గ్లాసులను అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేశారు. మిగిలిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూడా మండల కార్యాలయానికి వచ్చివున్న గ్లాసులను తీసుకువెళ్లన న్నారు. కార్యక్రమంలో ఎంఇఒ కార్యాలయ సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

సచివాలయంలో ఎంపిడిఒ తనిఖీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలంలోని మురగళ్ల సచివాలయంలో ఎంపిడిఒ అధికారి సి.శ్రీనివాసులు శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. వాలంటీర్ల హాజరు సక్రమంగా లేదని, వారు వారానికి 3రోజులు తప్పనిసరిగా బయోమెట్రిక్ విధానంలో ఆన్‌లైన్‌లో హాజరు నమోదు చేయాలని, అట్లు హాజరు నమోదు చేయని వాలంటీర్లపై తగిన చర్య తీసుకోవాల్సిందిగా ఆయన పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. తదుపరి నాడు-నేడు కింద మురగళ్ల జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ మేజర్, మైనర్ పనుల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. తదుపరి నూడా లేఅవుట్లను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఆనంద్, నీలిమ, డి.ఎ. కవిత, ఎ.ఎన్.ఎం. రాఘవ రాణి, ఇంజనీరింగ్ సహాయకులు అక్బర్, సంక్షేమ సహాయకులు రుషికర్, తదితరులు పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న 18వార్డు పేదలు

శానం హరిపై తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకోం..

ప్రజాశక్తి - కావలి

18వ వార్డులో ఎందరో పేదలకు ఏ అవసరమొచ్చినా ఆదుకుంటూ, సహాయం చేస్తూ టిడిపి 19వ వార్డు ఇన్‌ఛార్జిగా ఉన్న శానం హరి. ఈయన పై అధికార వైసిపి నాయకులు ఓ పథకం ప్రకారం కుట్రచేశారు. ప్రజలను తన వడ్డీ వ్యాపారంతో పీడించుకుని తింటున్న పాశం రాజేశ్వరితో ప్రెస్‌మీట్ పెట్టించి, అతనిపై తప్పుడు ప్రచారం చేయించారని 18వవార్డులోని పలువురు పేదలు తెలిపారు. శుక్రవారం వెంగళరావునగర్‌లో టిడిపి 18వ వార్డు ఇన్‌ఛార్జి శానంహరి నివాసానికి సమీపంలో ఆప్రాంతంలో నివసించే పలురకాల వృత్తులు చేసుకుని బతికే పేదలు అనేక మంది మీడియాతో మాట్లాడారు. పాశం రాజేశ్వరి ఈప్రాంతంలో పేదలకు100రూపాయలకు రూ.20, రూ.30లు ఒకవారానికి వడ్డీ చొప్పున వసూలు చేస్తూ, డబ్బు కట్టడం ఆలస్యమైతే వాళ్ళను తనకు చెందిన అనుచరులతో కొట్టి, కట్టేసి,వాళ్ల ఆస్తులను బలవంతంగా రాయించుకుంటుందని తెలిపారు. అలాంటి బాధితులు హరి దగ్గరకు వచ్చి, తమ కష్టం చెప్పుకుని, అతని పరపతిపై తక్కువ (2రూ.)వడ్డీకి అప్పుతెచ్చుకుని ,రాజేశ్వరి అప్పులు కట్టేస్తుంటారని ఆరోపించారు. తమ ప్రాంతంలో పేదలకు సహాయం చేసే మనిషిగా ఉన్న శానం హరిని పేదలు ఎంతగానో అభిమానిస్తుంటారని వారు తెలిపారు. తన ఎక్కువ వడ్డీల వ్యాపారం శానం హరి వల్ల దెబ్బతింటున్నది అన్న కోపంతో రాజేశ్వరి మీడియా ముందు అవాకులు చవాకులు మాట్లాడడం సరికాదన్నారు. అంతేగాక 18వ వార్డులో పేదలపాలిటి పెన్నిధిగా, టిడిపి ఇన్‌ఛార్జిగా ఉన్న శానం హరిని తమపార్టీలో చేరమని, అతను కోరినవన్నీ ఇస్తామని కావలి ఎంఎల్ఏ వద్దనుండి వారం రోజుల క్రితం కొందరు వైసిపి పెద్దమనుషులు వచ్చి బలవంతం చేశారన్నారు. తాను ఉన్న పార్టీనుంచి వేరొకపార్టీలోకి మారేదిలేదని శానం హరి తెగేసి చెప్పాడన్నారు. అందుకు హరి వాళ్లకు మింగుడు పడకపోగా, అతనిపై అతనికి వ్యతిరేకంగా పాశంరాజేశ్వరి చేత ఉన్నవి,లేనివీ చెప్పించారని వారుతెలిపారు. తమకు అండగా ఉన్న శానం హరిపై జరుగుతున్న కుట్రలను తాము ఖండిస్తున్నామన్నారు. ఎక్కువ వడ్డీలకు వ్యాపారం చేసే రాజేశ్వరి మాటలు ఎవరూ నమ్మడంలేదని, ఇకపై శానం హరిపైఅవాకులు, చవాకులు పేలితే ఆమెకు, ఆమె వెనుక ఉన్న వాళ్లకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. స్థానికులు ముద్రకొలను రాఘవేంద్ర, రమణమ్మ, కిరణ్‌కుమార్,తిరుమలశెట్టి లలిత, కావేటియల మందరావు, తిరుమలశెట్టి సుబ్బారావు, దుర్గా ప్రసాదు, పాశం శ్రీనివాసులు, భోగిశెట్టి సుబ్రహ్మ ణ్యం, పాశం రమణయ్య, పాశం కృష్ణ, వైరింగం కల్లయ్య, ఆర్.వెంకటేశు, తదితరులు పాల్గొన్నారు.

ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణంలోని శ్రీ షిర్డీసాయి పిరమిడ్ ధ్యాన కేంద్రంలో శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు హిమాలయయోగి కళాధర్ రెడ్డి ఆత్మజ్ఞాన శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో హిమాలయాల యోగి కళాధర్ మాట్లాడుతూ ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందగలరని, ధ్యానంతో మనసు ప్రశాంతతను పొందవచ్చన్నారు. అలాగే బుద్ధుని జీవిత చరిత్రను చక్కగా వివరించారు. సంసారంలో సంసారంలో నిర్వహణ గురించి చక్కగా వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ సుబ్రహ్మణ్యం మూరంరెడ్డి వెంకటేశ్వర్లు, ఈకార్యక్రమానికి విజయవాడ బాబు రావు రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

వేలం నిర్వహణ

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని వేంపాడు ఊటచెరువులో చిల్లకర్రను కొట్టుకునేం దుకు శనివారం సచివాలయంలో ఇరిగేషన్ డిఇ ఆధ్వర్యంలో ఖాదర్ మస్తాన్ ప్రభుత్వం తరపున రూ.1,63,144 వేలంను ప్రారంభించారు. వేలంపాటను దక్కించుకునేందుకు వేంపాడుతో పాటు, కడియంపాడు, అశోక్ నగర్, ప్రకాశం జిల్లా పామూరుకు చెందిన వారు కూడా పాటకు డిపాజిట్ చెల్లించి పాల్గొన్నారు. దీంతో పోటాపోటీన వేలం నిర్వహించారు. చివరికి అదే గ్రామానికి చెందిన తాతపూడి అభిషేలం రూ.3 లక్షల మూడు వేలు దక్కించుకున్నారు. ఫిబ్రవరి 20న పాట నిర్వహించగా అధికార పార్టీకి చెందిన కొంతమంది అభ్యంతరం తెలపడంతో వేలం వాయిదా పడిన విషయం అందరికీ తెలిసిందే ఎట్టకేలకు అధికారుల ఆధ్వర్యంలో వేలంపాటను నిర్వహించారు.

పోలంరెడ్డి కుటుంబానికి ఆనం పరామర్శ

ప్రజాశక్తి-కొడవలూరు

కోవూరు నియోజకవర్గ మాజీ ఎంఎల్ఎ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కుటుంబానికి ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి శనివారం పరామర్శించారు. తండ్రి, కోవూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి తాత పోలంరెడ్డి వెంకురెడ్డి మరణించిన సందర్భంగా వెంకురెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు.

వైసిపిలో వేడెక్కుతున్న వర్గ విభేదాలు

ప్రజాశక్తి-నెల్లూరు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కావలి పర్యటనకు వచ్చిన సమయంలో బాబాయ్.. అబ్బాయ్‌ల మధ్య సయోధ్య కుదుర్చి వెళ్లారు. మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్, డిప్యూటి మేయర్ రూప్‌కుమార్‌ల మధ్య విభేదాలు సమసిపోయాయని వైసిపి వర్గాలు ఊపిరి పీల్చుకున్నాయి. శుక్రవారం అర్ధరాత్రి డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ వర్గీయుడు, వైసిపి విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు హాజీపై గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడటం, తీవ్రంగా గాయపడటంతో నగరంలో వర్గ విభేదాలు ఒక్కసారిగా బయటపడ్డాయి. దాడికి నగర ఎంఎల్ఎ అనిల్‌కుమార్ యాదవ్ ప్రొత్సహించారని, తనకు ఆ దాడికి ఎటువంటి సంబంధం లేదని, అనవసరంగా తనపై బురద జల్లాలని ప్రయత్నిస్తే సహించేది లేదంటూ ఒకరిపై మరొకరు ఘాటైన ఆరోపణలు చేసుకున్నారు. ఈ విభేదాలు ఎంత వరకు దారితీస్థాయో వేచి చూడాల్సి ఉంది. నగరంలో మేడే సాంస్కృతిక ఉత్సవాలు అంగరంగ వైభవంగా సిపిఎం అనుబంధ సంఘాలు నిర్వహించాయి. అదే విధంగా దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నేత పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి కార్యక్రమాలను ప్రతి ఏడాదిలానే ఈ ఏడాది కూడా నిర్వహించారు. ప్రపంచ స్థాయిలో దేశ కీర్తిని చాటిన మహిళా రెజ్లర్లను లైంగిక వేదింపులకు గురి చేస్తున్న బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్ శరత్ సింగ్‌ను పోలీసులు తక్షణమే అరెస్టు చేసి క్రీడాకారులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఐద్వా, డివైఎఫ్ఐ, ఆవాజ్, ఎస్ఎఫ్ఐ ప్రజాసంఘాలు నిరసన కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు సంతకాల సేకరణ కార్యక్రమం సైతం నిర్వహించి కేంద్రానికి తమ నిరసన తెలియజేశాయి. అంతే కాకుండా లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపిపై పోలీసుల కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి, క్రీడాకారులపై నిర్ధాక్షణ్యంగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలంటూ ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. ఉపాది కూలీల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, ఈ కూలీలలకు వేతన బకాయిలు చెల్లించాలంటూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహించిన కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. టిడిపి నాయకులు నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్రకు సంఘీభావం తెలియజేస్తూ నగరంలో టిడిపి ఆధ్వర్యంలో భారీ స్థాయిలో సంబరాలు నిర్వహించారు. చేనేత కార్మికల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలంటూ ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా చేనేత, జోళి శాఖ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం విజయవంతమైంది. చేనేతను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం బడ్జెట్ కేటాయించాలని, నగరంలో అప్కో స్థలంలో చేనేత పార్కును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

వీక్షణం

22న వికలాంగులకు పరికరాలు పంపిణీ

ప్రజాశక్తి-సీతారామపురం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఆత్మకూరు డివిజన్ పరిధిలోని వికలాం గులకు అలింకో సంస్థ ద్వారా పరికరాలు ఇవ్వడానికి 22న ఆత్మకూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ఉంటుందని మండలంలోని వికలాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆదోని రమణయ్య, ఓంకారం వెంకట సుబ్బరాజు శనివారం ప్రకటనలో తెలిపారు. కృత్రిమ అవయవాలు, హియరింగ్ మిషన్, టచ్ ఫోన్లు, ట్రై సైకిళ్లు, వీల్ చైర్లు, బ్యాటరీ ట్రై సైకిల్లు, చేతి కర్రలు, సంక కర్రలు మొదలగు ఉపకరణ పరికరాలు అందజేస్తారని కావలసిన వికలాంగులు ఆధార్, రైస్ కార్డ్, వైకల్య ధ్రువీకరణ పత్రం, రెండు ఫోటోలతో 22వ తేదీన ఉదయం ఆత్మకూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంప్రదించాల న్నారు. 9492680279, 733726 8192 నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.